## క్లుప్తంగా

### ఎరువుల దుకాణాలు తనిఖీ



తనిఖీ చేస్తున్న ఏవో అనూష, ఎస్సై నరేశ్

**ముత్తారం:** మండలంలోని విత్తన దుకాణాల్లో వ్యవసాయ, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. మండలంలోని పలు విత్తన దుకాణాల్లో విత్తన రిజిస్టర్లను, బిల్ బుక్‌లను మండల వ్యవసాయ అధికారి అనూష, ఎస్సై నరేశ్ పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా విత్తనం కొనుగోలు చేసిన ప్రతీ రైతుకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలన్నారు.

### పిల్లల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి

**సుల్తానాబాద్‌రూరల్:** పిల్లల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పీఎం షేక్ అన్నారు. మండలంలోని గర్రెపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్ స్కూల్‌లో మండలస్థాయి ఎఫ్‌ఎల్‌ఎన్ శిక్షణ కార్యక్రమం మంగళవారం చేపట్టారు. ఎంఈవో రాజయ్యతో కలిసి అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు ఉన్నారు.

### విస్తృతంగా బడిబాట



బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

**యైటింక్లయిన్‌కాలనీ:** రామగుండం కార్పొరేషన్ 19వ డివిజన్ న్యూమారేడుపాకలోని నరసింహపురం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం విస్తృతంగా బడిబాట నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. పాఠశాల హెచ్‌ఎం స్వర్ణ, టీచర్లు పాల్గొన్నారు.

### కాటమయ్య రక్షణ కవచాల పంపిణీ

**రామగుండం:** అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లిలో గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్‌లను రామగుండం ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఎస్సై మాట్లాడుతూ కల్లు గీసే గీత కార్మికులు చెట్లు ఎక్కి, దిగే క్రమంలో ప్రమాదాలు జరగకుండా కాటమయ్య రక్షణ కవచం కిట్ ఉపయోగపడుతుందన్నారు. హెడ్ కానిస్టేబుళ్లు ఖదీర్, ప్రసాద్, కానిస్టేబుళ్లు రఘు, నరేశ్, రాజు, గ్రామ గీత కార్మికులు పాల్గొన్నారు.

### సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**జూలపల్లి:** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో తగిన చర్యలు తీసుకోవాలని మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించారు. ప్రణాళికబద్ధంగా డ్రై డే, మురుగు కాల్వలు శుభ్రం చేయడం, డ్రింకింగ్ వాటర్ క్లోరినేషన్‌పై అవగాహన కల్పించారు. ఎంపీడీవో పద్మజ, ఎంపీవో అనిల్‌రెడ్డి, కార్యదర్శులు మోహన్, విజయ్‌కుమార్, రేవతి, మద్దెల సతీశ్, ఎఫ్‌ఏలు నర్సయ్య, అజయ్, శ్రీలత, శోభ ఉన్నారు.

### విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు అందజేయాలి

**గోదావరిఖనిటౌన్:** విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు అందజేయాలని గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.నాగభూషణంకు ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం మంగళవారం వినతిపత్రం అందజేశారు. ప్రీతం మాట్లాడుతూ కేజీ టూ పీజీ వరకు విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. నాయకులు మొలుగూరి నితిలేష్, ఎల్కపల్లి సురేశ్, మాతంగి సాగర్, రౌతు అరవింద్ పాల్గొన్నారు.

**మొక్కలు నాటిన బీజేపీ నాయకులు**

**ఓదెల:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరిపాలన 11 ఏళ్ల పూర్తిచేసుకున్న సందర్భంగా ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానం ఆవరణలో బీజేపీ నాయకులు మంగళవారం మొక్కలు నాటారు. పోచమ్మగుడి వద్ద మొక్కలు నాటి మొక్కులు చెల్లించారు. బీజేపీ సీనియర్ నాయకులు క్రాంతి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పుల్లూరి పృథ్వీరాజ్, నాయకులు తీర్థాల కుమార్, దాత రాకేశ్, తూడి రాజేందర్, గోపాల్‌రెడ్డి, చర్లపల్లి రాజు పాల్గొన్నారు.

**సకాలంలో రుణాలు చెల్లించాలి**

**సుల్తానాబాద్:** రైతులు తీసుకున్న వ్యవసాయ పంట రుణాలు సకాలంలో చెల్లించి వడ్డీ రాయితీ లబ్ధి పొందాలని స్టేట్ బ్యాంకు రీజినల్ మేనేజర్ రవీంద్రసింగ్ అన్నారు. పట్టణంలో మంగళవారం వ్యవసాయ రుణ అవగాహన వారోత్సవాలు నిర్వహించారు. బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# ప్రయాణం సాగేదెలా?

- బిల్లులు రాక నిలిచిన కాల్వశ్రీరాంపూర్‌-పొత్కపల్లి డబుల్‌రోడ్డు పనులు
- ఇబ్బందుల్లో ప్రయాణికులు, వాహనదారులు
- త్వరగా పూర్తి చేయాలని డిమాండ్



కాల్వశ్రీరాంపూర్‌-పొత్కపల్లి ఆర్‌అండ్‌బీ రహదారి

**కాల్వశ్రీరాంపూర్:** కాల్వశ్రీరాంపూర్‌–పొత్కపల్లి డబుల్ రోడ్డు నిర్మాణ పనులు బిల్లులు రాక నిలిచిపోయాయి. ఈ రహదారి నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.30కోట్ల సీఆర్‌ఐఎఫ్ నిధులు కేటాయించింది. 11 కిలోమీటర్ల దూరం, 33 ఫీట్ల వెడల్పు 23 ఫీట్ల బీటీరోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంతో గుంతలపై ఇన్నాళ్ల పడ్డ కష్టాలు తీరబోతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రారంభంలో వేగవంతంగా కొనసాగిన పనులు నెలరోజులుగా నిలిచిపోయాయి. వర్షాకాలం సమీపిస్తుండటంతో రాకపోకలు సాగేదెలా అని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**దుమ్ములేస్తోంది..**

కాంట్రాక్టర్ పనులు నిలిపివేయడంతో వాహనాల వేగానికి దుమ్ములేచి కళ్లల్లో పడుతోందని ప్రయాణికులు వాపోతున్నారు. ఇటీవల ఇటుక బట్టీల వారికి చెరువు మట్టికి అనుమతి ఇవ్వడంతో మట్టి లారీలతో సైతం దుమ్ములేచి పరిసరాల్లో ఇళ్లపై దుమ్ము చేరుతోందని, ఒక్కోసారి భోజనం చేయలేక పోతున్నామని స్థానిక ప్రజలు వాపోతున్నారు. దుమ్ముతో అనారోగ్యానికి గురవుతున్నామని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, పనులు పూర్తయ్యే వరకు ట్యాంకర్ల ద్వారా నీటిని చల్లించాలని ఆయా గ్రామాల ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

**బిల్లులు చెల్లించాల్సి ఉంది**

కాల్వశ్రీరాంపూర్‌–పొత్కపల్లి డబుల్ రోడ్డు నిర్మాణ పనులు నిలచిపోయిన మాట వాస్తవమే. కాంట్రాక్టర్ 20శాతం పనులు పూర్తి చేశాడు. బిల్లులు చెల్లిస్తేనే మళ్లీ పనులు మొదలు పెడతానంటున్నాడు.

– గుణశేఖర్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ, ఏఈఈ, సుల్తానాబాద్

## కాంగ్రెస్ నాయకుల సంబరాలు



మంథని: సంబరాల్లో కాంగ్రెస్ నాయకులు

**మంథని:** మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబును టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించడంపై మంగళవారం మంథనిలోని అంబేడ్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, నాయకులు ఓడ్నాల శ్రీనివాస్, చొప్పరి సదానందం, బూడిద శంకర్, శశిభూషణ్ కాచే పాల్గొన్నారు.

**యైటింక్లయిన్‌కాలనీ:** మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబును కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకమైన సందర్భంగా కాలనీ కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచారు. కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెండ్ మారెల్లి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్, జక్కుల దామోదర్‌రావు, సారయ్యనాయక్, యాదగిరి తిరుపతి, మార్క రాజు, చక్రపాణి, తరుపతిరెడ్డి, రాములు పాల్గొన్నారు.

**జూలపల్లి:** యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మానుమండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు సంబరాలు చేశారు. నాయకులు దాడి కుమార్, ముమ్మాడి రవి, నెరువట్ల రమేశ్, అమరగాని సాయి, చీదురు శ్రీనివాస్, గుండా సాగర్, చింతమల్ల రాములు, ఇరువురాల ప్రభాకర్, మల్లారపు రవీందర్, బెజ్జంకి రవి, మహేశ్, వెంకటేశ్ ఉన్నారు.

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

**సుల్తానాబాద్‌రూరల్:** రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని రాయబ్ తహసీల్దార్ రాకేశ్ కోరారు. మండలంలోని రేగడిమద్దికుంటలో మంగళవారం రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి భూసమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. గిర్దావర్ సమ్మయ్య, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

**ముత్తారం:** మండలంలోని శుక్రవారంపేట, ముత్తారంలో భూభారతి రెవెన్యూ సదస్సులు సజావుగా జరిగాయని తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ముత్తారంలో 62, శుక్రవారంపేటలో 7 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ పేర్కొన్నారు.

**ఓదెల:** ఓదెలలో జరిగిన రెవెన్యూ సదస్సులో రైతుల వద్ద నుంచి 85 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ ధీరజ్‌కుమార్ పేర్కొన్నారు.

**కమాన్‌పూర్:** మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో 38 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ వాసంతి తెలిపారు. కమాన్‌పూర్ గ్రామంలో రెండు రోజుల పాటు నిర్వహించిన సదస్సులో 55 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**జూలపల్లి:** మండల కేంద్రంతో పాటు వడ్కాపూర్ గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుకు రైతుల నుంచి స్పందన వచ్చింది. వడ్కాపూర్‌లో తహసీల్దారు స్వర్ణ, జూలపల్లిలో డీటీ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించారు. వడ్కాపూర్‌లో 66 దరఖాస్తులు, జూలపల్లిలో 16 దరఖాస్తులు వచ్చాయి. ఆర్‌ఐ భవానీప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

### నిజ వేతన ఆధారిత పెన్షన్ కోసం వినతి

**జ్యోతినగర్:** ఎన్టీపీసీ రామగుండం సంస్థలో ఉద్యోగ విరమణ మాజీ ఉద్యోగులకు నిజ వేతన ఆధారిత పెన్షన్ కోసం ఈపీఎఫ్‌వో కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. కరీంనగర్‌లోని కార్యాలయంలో కమిషనర్ మహమ్మద్ ఫసియొద్దీన్‌కు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆకుల రాంకిషన్‌తో పాటు పలువురు మాజీ ఉద్యోగులు మంగళవారం వినతిపత్రం అందించారు. ఉద్యోగుల సంఘం మాజీ ఉపాధ్యక్షుడు మంగళంపల్లి రాంనారాయణ, శ్రీపతిరావు, జానకిరాం ఉన్నారు.

## సంక్షిప్త వార్తలు

**• రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు**

**పెద్దపల్లిరూరల్:** జిల్లా కేంద్రంలో మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. స్కూటీపై కాలేజీకి వెళ్తున్న ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థినులను ఓ లారీ ఢీకొట్టిన ఘటనలో వారు గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే పట్టణానికి చెందిన ఓమసియా, భోజన్నపేటకు చెందిన అక్షయ అనే ఇద్దరు విద్యార్థినులు ట్రినిటీ ఇంజినీరింగ్ కాలేజీలో చదువుతున్నారు. కాలేజీకి స్కూటీపై వెళ్తుండగా పెద్దపల్లిరూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రధాన రహదారిలో వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ స్కూటీని ఢీకొన్నది. ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి వారిని 108 అంబులెన్స్ ద్వారా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారణమైన లారీని స్వాధీనం చేసుకొని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

**• విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం**

**సుల్తానాబాద్:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేస్తున్నారని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి డా.పీఎం షేక్ అన్నారు. మండల కేంద్రంలో ఎఫ్‌ఎల్‌ఎన్ శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ఆయన సందర్శించి మాట్లాడారు.

**• రోడ్డు పనులు ప్రారంభం**

**మంథని:** పట్టణంలోని బోయినిపేటలో మంగళవారం అధికారులు రోడ్డు పనులను ప్రారంభించారు. కొన్నిరోజుల క్రితం బోయినిపేటకు చెందిన పోతరవేని క్రాంతికుమార్ రోడ్డు పూర్తిగా ధ్వంసమైందని, మరమ్మతు చేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులకు క్రాంతి కృతజ్ఞతలు తెలిపారు.

**• అందరికీ ఉద్యోగాలిచ్చేలా చూడాలి**

**గోదావరిఖని:** సంస్థలో మారుపేర్ల బాధితులందరికీ వన్‌టైం సెటిల్‌మెంట్ కింద ఉద్యోగాలిచ్చేలా చూడాలని మారుపేర్ల సంఘం నాయకులు కోరారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ విషయాన్ని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి ఒప్పించడంపై ఐఎన్‌టీయూసీ నేత జనక్‌ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు లక్క శ్రావణ్‌గౌడ్, వంగ సంతోష్, హరీశ్, వెంకటేశ్, రాజయ్య పాల్గొన్నారు.

**• కష్టపడ్డ వారికి కాంగ్రెస్‌లో సముచిత స్థానం**

**రామగిరి:** కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు నిరంతరం పనిచేసిన దుద్దిళ్ల శ్రీనుబాబుకు పార్టీలో సముచిత స్థానం లభించిందని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్ అన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా దుద్దిళ్ల శ్రీనుబాబును నియమించిన సందర్భంగా మంగళవారం సెంటినరీకాలనీ శ్రీపాదభవన్ వద్ద మండల అధ్యక్షుడు రొడ్డ బాపన్నదాధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. అలాగే యూత్ నాయకులు బర్ల శ్రీనివాస్, మోత్కురి అవినాష్ ఆధ్వర్యంలో ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు.

**• నూతన 49వ డివిజన్‌ను మార్పు చేయొద్దు**

**ఫెర్టిలైజర్‌సిటీ:** రామగుండం నగరపాలక సంస్థ ఇటీవల విడుదల చేసిన డివిజన్ల విస్తరణ జీవో నెంబర్ 12లో కార్పొరేషన్ 39వ డివిజన్ పరిధిలోని పలు కాలనీలను నూతన 49వ డివిజన్ పరిధిలో గౌతమినగర్, ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీ, ప్రగతినగర్, మాతంగికాలనీ డివిజన్‌గా ఏర్పాటు చేశారు. నూతనంగా ఏర్పడిన డివిజన్‌ను మార్పులు చేయకుండా కొనసాగించాలని ఎఫ్‌సీఐ ఎంప్లాయీస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గుంపుల బాలరాజ్ మంగళవారం మున్సిపల్ కమిషనర్, అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

**• మొక్కలు నాటిన మందుబాబులు**

**గోదావరిఖనిటౌన్:** డ్రంకెన్ డ్రైవ్‌లో వన్‌టౌన్ పోలీసులకు పట్టుబడ్డ మందుబాబులను కోర్టు డ్యూటీ ఆఫీసర్ అభి గోదావరిఖని 1వ అదనపు న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. కాగా న్యాయమూర్తి ఒక్కొక్కరికి రూ.2వేల జరిమానా విధించారు. అంతేకాకుండా గోదావరిఖని ప్రభుత్వ బాలికల పాఠశాల ఆవరణ శుభ్రం చేసి మొక్కలు నాటాలని ఆదేశించారు. మందుబాబులు పాఠశాల ఆవరణ శుభ్రం చేసి, మొక్కలు నాటారు.

**• దేవుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి**

**సుల్తానాబాద్‌రూరల్:** దేవుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ ఆకాంక్షించారు. సుల్తానాబాద్ మండలం మంచిరామిలో జరుగుతున్న రేణుక ఎల్లమ్మ పట్నాల మహోత్సవంలో మంగళవారం ఆయన పాల్గొన్నారు.

### ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన రామగుండం ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

**గోదావరిఖని:** రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మంగళవారం కలిశారు. రామగుండంలోని సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎస్‌ఐఎంఎస్ ) అభివృద్ధికి అవసరమైన పలు మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు. సిమ్స్ వద్ద ఉన్న రాజీవ్ రహదారిపై పాదచారుల కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, అటెండెంట్స్ కోసం ప్రత్యేకంగా డైనింగ్ హాల్, రెస్ట్ రూంలు, మార్చురీ నిర్మాణం ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

### పుడమిపుత్ర అవార్డు అందుకున్న 'సానా'



అవార్డు అందుకుంటున్న సానా రామకృష్ణారెడ్డి

**కమాన్‌పూర్:** మండలంలోని జూలపల్లి ఆదర్శ నగర్‌కు చెందిన సానా రామకృష్ణారెడ్డి మంగళవారం హైదరబాద్‌లోని రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పుడమిపుత్ర అవార్డు అందుకున్నారు. సానా రామకృష్ణారెడ్డి చేస్తున్న సేవలను గుర్తించిన విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపకులు మధు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో ఈ అవార్డు ప్రదానం చేశారు.

### మేజిక్ రాజాకు స్ఫూర్తి పురస్కారం



పురస్కారం అందుకుంటున్న మేజిక్ రాజా

**గోదావరిఖనిటౌన్:** బహుముఖ ప్రజ్ఞాశాలి, ఇంద్రజాలికుడు మేజిక్ రాజా స్ఫూర్తి పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో వసుంధర విజ్ఞాన వికాస మండలి 32వ వార్షిక వేడుకల్లో భాగంగా మంగళవారం మేజిక్ రాజా పురస్కారం అందుకున్నారు.

### హామీలు అమలు చేయాలి

**మంథని:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. మంథనిలో మంగళవారం వారు సర్వమత ప్రార్థనలు చేశారు. డివిజన్ కన్వీనర్ గోగుల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం, ఆయా మండలాల అధ్యక్షులు కాసిపేట సాంబయ్య, బండారి సుధాకర్, దాసరి రామస్వామి పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ చరిత్రాత్మక విజయం



ఉత్సవాల్లో బీజేపీ నాయకులు

**సుల్తానాబాద్:** ఆపరేషన్ సిందూర్ చరిత్రాత్మక విజయమని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు అన్నారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలన పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని సంబరాలు నిర్వహించారు. పార్టీ జిల్లా నాయకులు సొదరి మహేందర్‌యాదవ్, కోట నాగేశ్వర్, మండల నాయకులు కొల్లూరి సంతోష్, ఇగురం రామస్వామి, భాగ్యలక్ష్మి, దాసరి వెంకటేశ్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శులు గుడ్ల వెంకటేశ్, గజభీంకార్ పవన్, ఉపాధ్యక్షులు బుసారపు సంపత్, ఎలవేని తిరుపతి, కందునూరి కుమార్, బీజేవైఎం నాయకులు బుర్ర సతీశ్‌గౌడ్, వల్స సాయికిరణ్, రామిడి రవీందర్, కనుకుంట్ల జోగేందర్, నాయకులు సుధాకర్, ఈశ్వర్, సాయి, శ్రీనివాస్, ప్రవీణ్ పాల్గొన్నారు.




**ఫెర్టిలైజర్‌సిటీ:** వేసవి సెలవుల అనంతరం జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ లక్ష్మీపురం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పిచ్చిమొక్కలు పెరిగి ప్రమాదకరంగా ఉన్నాయి. రామగుండం నగరపాలక సంస్థ అధికారులు స్పందించి నాలాలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**వాట్సాప్ చేయండి..**

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

## సింగరేణి వార్తలు

### కార్మికుడిని ఖాళీ చేయించి ప్రైవేట్ వ్యక్తికి కేటాయింపా?



మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్

**గోదావరిఖని:** సంస్థలో పనిచేస్తున్న కార్మికుడిని క్వార్టర్ల నుంచి బలవంతంగా ఖాళీ చేయించి ప్రైవేట్ వ్యక్తికి అప్పగిస్తున్నారని హెచ్‌ఎంఎస్ అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ ఆరోపించారు. యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడారు. సంస్థలో మునుపెన్నడూ లేనివిధంగా సర్వీస్‌లో ఉన్న కార్మికుడిని క్వార్టర్ ఖాళీ చేయించి ప్రైవేటు వ్యక్తులకు కేటాయించారన్నారు. కొట్లాడి సాధించుకున్న కార్మికుల హక్కులు, సదుపాయాలను అధికారులు కాలరాస్తుంటే గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కనీసం నోరు మెదపకపోవడం అన్యాయమన్నారు. స్థానిక హనుమాన్‌నగర్‌లో ఈ పరిస్థితి నెలకొందన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధితుడికి పరిహారం ఇవ్వడంతో పాటు, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

### సీబీఎస్‌ఈ మెగా క్యాంపస్ ఏర్పాటు చేయాలి

**గోదావరిఖని:** అత్యున్నత విద్యాప్రమాణాలతో గోదావరిఖనిలో మెగా సీబీఎస్‌ఈ క్యాంపస్ ఏర్పాటు చేయాలని టీబీజీకేఎస్ నాయకులు కోరారు. ఆర్జీ–1 ఏరియాకు వచ్చిన ఎడ్యుకేషన్ జీఎంను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈప్రాంతంలో దాదాపు 12వేల మంది ఉద్యోగులు నివసిస్తున్నారని, వీరి పిల్లల సౌలభ్యం కోసం సీబీఎస్‌ఈ క్యాంపస్ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్జీ–2 ఏరియాలోని యైటింక్లయిన్‌కాలనీలో ఏర్పాటు చేసిన సీబీఎస్‌ఈ స్కూల్‌లో 406 సీట్లకు 1600 దరఖాస్తులు రావడంతో ఉద్యోగుల పిల్లలకు సీట్లు దొరకని పరిస్థితి ఉందన్నారు. మొత్తం సీట్లలో 90శాతం సీట్లను ఉద్యోగుల పిల్లలకు కేటాయించాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు వడ్డేపల్లి శంకర్, చెల్పూరి సతీశ్, చల్లా రవీందర్‌రెడ్డి ఉన్నారు.

### బదిలీపై వెళ్తున్న పర్సనల్ డీజీఎంకు సన్మానం



సన్మానిస్తున్న జీఎం లలిత్‌కుమార్

**గోదావరిఖని:** సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 పర్సనల్ డీజీఎంగా పనిచేస్తూ ఎన్టీపీసీకి బదిలీపై వెళ్లిన డి.కిరణ్‌బాబును మంగళవారం సన్మానించారు. జీఎం కార్యాలయంలోని జీఎం చాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్, ఏరియా ఇంజినీర్ దాసరి వెంకటేశ్వర్‌రావు, ఐఈడీ ఏజీఎం ఆంజనేయులు, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, ఫైనాన్స్ డీజీఎం ధనలక్ష్మిభాయి, మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ శ్రావణ్‌కుమార్, హన్మంతరావు, కుమారస్వామి, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి పాల్గొన్నారు.

### రోస్టర్ రికార్డుల పరిశీలన



సమావేశంలో ఎస్సీ చీఫ్ లైజన్ అధికారి

**రామగిరి:** సింగరేణి అన్ని ఏరియాల వ్యాప్తంగా చేస్తున్న రోస్టర్ రికార్డు పరిశీలనలో భాగంగా మంగళవారం ఆర్జీ–3 ఏరియాలో ఎస్సీ చీఫ్ లైజన్ అధికారి దుర్గం రాంచందర్, కమిటీ సభ్యులు రాజేశ్వర్, వెంకటేశ్వరరావు, తిరుపతి, మహేశ్ పర్యటించారు. ముందుగా జీఎం కార్యాలయంలో ఆర్జీ–3 జీఎం కొలిపాక నాగేశ్వరరావు స్వాగతం పలికారు. అనంతరం పర్సనల్ మేనేజర్ బి.సుదర్శనం ఏరియాలోని వివిధ గనులు, విభాగాల్లో ఉన్న ఎస్సీడబ్ల్యూఏ పోస్టుల ఖాళీలకు అనుగుణంగా ఎస్సీ రిజర్వేషన్ ప్రకారం రోస్టర్ విధానంలో చేపట్టిన నియామకాలు, పదోన్నతులు కమిటీకి తెలిపారు. ఎస్‌వోటూ జీఎంలు ఎం.రాంమోహన్, బి.వి.సత్యనారాయణ, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, రాజేంద్రకుమార్, ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు బాలాంకుస్, బత్తుల శంకర్, శ్రీనివాస్, ఉదయ్‌కుమార్, అధికారులు గుర్రం శ్రీహరి, మతీన్ హుస్సేన్, పి.రాజేశం పాల్గొన్నారు.

### కుల్ఫీలో ఈగ



**కాల్వశ్రీరాంపూర్:** కుల్ఫీలో చనిపోయిన ఈగ ప్రత్యక్షమైన సంఘటన కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. ఈ విషయమై వినియోగదారు ఐస్‌క్రీం తయారీదారుని నిలదీస్తే పొంతన లేని సమాధానం ఇచ్చి వాహనంతో పరారైనట్లు తెలిపారు. తయారీదారులు ఐస్‌క్రీం తయారీ సమయంలో నిర్లక్ష్యం వహించడంతో అప్పుడప్పుడు ఫంగస్, బల్లులు, ఈగలు, పురుగులు వస్తున్నాయని వినియోగదారులు చెప్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### ఆర్జీ–3లో రీజియన్ సేఫ్టీ జీఎం పర్యటన

**రామగిరి:** ఆర్జీ–3 ఏరియాలో రామగుండం రీజియన్ సేఫ్టీ జీఎం సుంకర మధుసూదన్ మంగళవారం పర్యటించారు. జీఎంగా బాధ్యతలు స్వీకరించి మొదటిసారి ఆర్జీ–3 ఏరియాకు వచ్చిన సందర్భంగా జీఎం కార్యాలయంలో ఆర్జీ–3, ఏపీఏ జీఎం కొలిపాక నాగేశ్వరరావు సన్మానించారు. ఓసీపీ–2గనిలో భద్రతాపరంగా తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఎస్‌వోటూ జీఎంలు ఎం.రాంమోహన్, బి.వి.సత్యనారాయణ, ప్రాజెక్టు ఇంజనీర్ చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియాసెక్యూరిటీ అధికారి షబ్బీరుద్దీన్, అధికారులు కోల శ్రీనివాస్, గుర్రం శ్రీహరి పాల్గొన్నారు.